బోర్లలో తగ్గిన నీరు...ఎండిన పొలాలు



ఎండిన వరి పొలంలో రవి , నెర్రెలు వారిన పొలంలో ఆసిఫ్

పరిగి, మార్చి 23 : తన కష్టాన్ని నమ్ముకొని ఆరుగాలం వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతన్నలకు ఈసారి నిరాశ ఎదురవుతున్నది. అష్టకష్టాలు పడి, అప్పులు చేసి మరీ పంటలు పండిద్దామని వరి సాగు చేసిన రైతులకు సంబంధించి రోజు రోజుకూ బోర్లలో అడుగంటుతున్న నీటితో పంటలు ఎండుముఖం పడుతూ తీవ్ర నష్టాలలోకి నెడుతున్నాయి. కొన్నిచోట్ల పక్క పొలం వారి బోరుతో నీరు తీసుకొని గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నా ఆశించిన స్థాయిలో నీరు లేక వరి పంట ఎండుముఖం పడుతున్నది. వివరాల్లోకి వెళ్తే.. పరిగి మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన పొట్ట రవి కుటుంబం వ్యవసాయం జీవనాధారంగా పంటలు పండిస్తున్నది. రవి తనకు గల 2 ఎకరాలలో మొక్కజొన్న, ఇతర పంటలు వేయగా పక్కనే గల ఇతరుల పొలాన్ని ఎకరాకు రూ.10వేలు చొప్పున ఒక ఎకరం 10 గుంటలు పొలంలో వరి సాగు చేశాడు. వరి సాగుకు సుమారు రూ.20వేలు పైగానే పెట్టుబడి పెట్టాడు. తీరా పంట బాగుందనుకునే సమయంలో

పెట్టుబడి కూడా రాని దుస్థితి ..

బోరులో నీరు అడుగంటి వరి పంట ఎండుముఖం పడుతుంది. ఇప్పటికే పొలం నెర్రెలు వారింది. అలాగే ఆయన తండ్రి పొట్ట హన్మంతుకు ఎకరంన్నర పొలం ఉండగా, తన తమ్ముడికి చెందిన మరో ఎకరంన్నర పొలం కౌలుకు తీసుకొని వరి సాగు చేశారు. మూడు ఎకరాలలో వరి సాగు చేపట్టగా బోర్లలో నీరు పూర్తిగా తగ్గిపోయి వరి పంట ఎండుతున్నదని రవి ఆవేదన వ్యక్తం చేశారు. తాను సాగు చేసిన వరికి సంబంధించిన బోరును మరింత లోతుకు వేసేందుకు సుమారు రూ.60వేలు ఖర్చు చేసి లోతు పెంచినా నీరు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సాగు చేసిన వరి పంట ఎండుతుందని, పెట్టిన పెట్టుబడి లక్షకు పైగా, బోరుకు రూ.60వేలు తమ కుటుంబానికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని తీవ్రంగా మనోవేదన చెందుతున్నారు. బోర్లలో వేగంగా నీటి మట్టం తగ్గుతుండడంతో పంటలు చేతికి వచ్చే అవకాశమే లేకుండాపోతుందని పేర్కొన్నారు.

నారు వేసిన వెంటనే నీరు బంద్..

నారాయణపూర్ గ్రామానికి చెందిన రైతు ఆసిఫ్ కుటుంబం రెండు ఎకరాలలో వరి పంటను సాగు చేశాడు. ఇందుకు సుమారు రూ. 50వేల వరకు ఖర్చయింది. వరి సాగుకు విత్త నాలు, కరిగెట, నాట్లు వేసేందుకు పెట్టుబడి పెట్టి అంతా బాగుందను కున్న సమయంలో నాట్లు వేసిన వెనువెంటనే బోరులో నీరు రావడం పూర్తిగా ఆగిపోయింది. అంతకుముందు వస్తున్న నీటితో పంట పండు తుందని ఆశించి వరి సాగు చేపట్టి నాట్లు వేయించగా నీరు రాకపోవ డంతో పంట పూర్తిగా ఎండిపోతుందని ఆసిఫ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. గత సంవత్సరం సైతం బోరు, మోటారు తదితర వాటి కోసం రూ.2లక్షలు పైగానే ఖర్చు చేసినట్లు ఆసిఫ్ పేర్కొన్నారు. ఎంతో ఆశగా పంటలు పండిస్తే నిరాశ మిగులుతుందని ఆయన వాపోయారు.

పలు గ్రామాల్లో వడగండ్ల వాన

పరిగిలో కురిసిన వడగండ్లు

పరిగి, మార్చి 23: పరిగి పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం వడగండ్ల వర్షం కురిసింది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వడగండ్లతోపాటు కొంతసేపు వర్షం కురిసింది. గత శుక్రవారం రాత్రి సైతం వర్షం కురియడం వల్ల వాతావరణం కొంత చల్లబడింది. గత కొద్ది రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండగా అకాల వర్షంతో చల్లటి వాతావరణం ఏర్పడింది.

బంట్వారం(కోట్‌పల్లి): కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి, బార్వాద్ తదితర గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం ఓ మోస్తరుగా వడగండ్ల వాన కురిసింది. దీంతో పంటలకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదని రైతులు పేర్కొంటున్నారు. ఇదే వర్షం ఈదురు గాలులతో తీవ్రంగా కురిస్తే కాస్త జొన్న, ఉల్లి తదితర పంటలకు నష్టం జరిగేదని రైతు నర్సింహులు తెలిపారు. కాగా వర్షంతో వాతారణం చల్లబడింది

కులకచర్ల: కులకచర్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం వర్షం కురిసింది. ఎండాకా లంలో వేసవి

కోట్‌పల్లి మండలం బార్వాద్‌లో..

తాపంతో ఉన్న ప్రజలకు తేలిక పాటి వర్షంతో కాస్త చల్లదనం లభించింది. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బొంరాస్‌పేట: మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఆదివారం పిడుగుపాటుకు గేదె మృతి చెందింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రైతు కోడి కృష్ణయ్య తండ్రి నర్సయ్య తన పొలంలో గేదెను చెట్టుకింద కట్టేసి ఇంటికి వచ్చారు. సాయంత్రం సమయంలో వర్షం వస్తుందని గేదెను షెడ్‌లో కట్టేయడం కోసం చేను దగ్గరకు వెళ్లాడు అప్పటికే గేదెపై పిడుగుపడి మృతి చెంది కనిపించింది. గేదె మృతిచెందడంతో ఉపాధి కోల్పోయానని, దాని విలువ రూ. లక్షా 30వేల వరకు ఉంటుందని ప్రభుత్వం సాయం చేసి ఆదుకోవాలని బాధితరైతు కోరారు. ఈదురుగా లులతో కూడిన గాలివానతో దుద్యాల మండల కేంద్రంలో చెట్లు నేల కొరిగాయి. మండల వ్యాప్తం గా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది.

దెబ్బ తిన్న పంటల పరిశీలన

మర్పల్లి, మార్చి 23: మండలంలోని కొంషేట్‌పల్లి, బిల్కల్, మల్లికార్జునగిరి తదితర గ్రామాలలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వనగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఆదివారం బిల్కల్ క్లస్టర్ ఏఈవో జోత్స్న ఆయా గ్రామాల్లోని పంట పొలా లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలను పరిశీలించి నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామన్నారు..

బొంరాస్‌పేట దుద్యాల మండల కేంద్రంలో..

పరిగి, మార్చి 23 : పరిగిలోని శారద గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపట్టే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్‌విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తాండూరు, మార్చి 23: కాంగ్రెస్ సర్కార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆదివారం రాత్రి తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో ముస్లింలకు'ఇఫ్తార్ విందు'ను ఇచ్చారు. నియోజకవర్గంలోని వందలాది మంది ముస్లింలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మైనార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాల సాధనకు యువత పాటుపడాలి...

పరిగి, మార్చి 23: స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం పరిగిలో ఆయన చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకట్రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, సీపీఎం నాయకులు, పట్టణంలోని భగత్‌సింగ్ విగ్రహానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుస్స చంద్రయ్య, హబీబ్, రఘురాం, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

దోమ: అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పురస్కరించు కొని దోమ మండల కేంద్రంలోని హనుమాన్ చౌరస్తాలో సీపీఎం మండల అధ్యక్షుడు సత్తయ్య ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం యువత పాటుపడాలన్నారు. భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో మరో పోరా టానికి సిద్ధం కావా లని కార్యక్రమంలో వెంకటయ్య, మొగులయ్య, మనోజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పరిగి, మార్చి 23 : పరిగి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో 2002-03 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాల ఆవరణలో జరిగిన సమ్మేళనం సందర్భంగా ఆనాటి గురువులు, ప్రబంధకారిణి సభ్యులను వారు ఘనంగా నన్మానించుకున్నారు. తమ చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.

కులకచర్ల, మార్చి 23 : మండల పరిధిలోని పలుగ్రామాల్లో వరి పొలాలు ఎండిపోతున్నాయి. బోర్లలో నీళ్లు తగ్గడంతో వేసిన పంటలకు నీళ్లు అందించాలంటే ఇబ్బందిగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. చెరువుల కింద కూడా వేసిన పంటలు నీరు అందక ఎండిపోతున్నాయి. రైతు భరోసా కూడా రాకపోవడంతో రైతులు తాము చేసిన అప్పులు ఎలా తీర్చేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బొంరాస్‌పేట్, మార్చి23: దుద్యాల మండలం లగచర్ల గ్రామ నూతన యాదవ మహాసభ సంఘం గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యాదవులకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని యాదవులు తమ వాటాకోసం పోరాటానికి సిద్ధం కావాలని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యాదయ్యయాదవ్,ఉపాధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్ అన్నారు.గ్రామ అధ్యక్షుడిగా రమేశ్ యాదవ్,ఉపాధ్యక్షులుగా మహేశ్,రాజు,ప్రధానకార్యదర్శిగా వెంకట్‌రాములు, కోశాధికారిగా శ్రీనివాస్,కార్యదర్శులుగా రమేశ్,శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు గా కృష్ణయ్య,సలహాదారుగా భాస్కర్,శ్రీనివాస్,ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్నే బస్వరాజ్,నర్సింహులు,యాదగిరి,వెంకటేశ్,ప్రభాకర్, అనంతయ్య, హన్మంతు, కిష్టప్ప, రమేశ్,బాల్‌రాజ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిగూడలో వ్యక్తి హత్య

కందుకూరు, మార్చి 23 : ఓ వ్యక్తి హత్యకు గురైన ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నీతారామ్ కథనం ప్రకారం.. మండల పరిధిలోని సరస్వతిగూడ గ్రామానికి చెందిన మొలగాసి సుధాకర్(34) అదే గ్రామానికి చెందిన శమంత, అలియాస్ శశికళకు కొన్ని రోజుల కిందట అప్పుగా డబ్బులు ఇచ్చాడు. అవసరం నిమిత్తం సుధాకర్ శనివారం మధ్యా హ్నం శమంత ఇంటికి వెళ్లి అప్పుగా ఇచ్చిన డబ్బులను అడిగాడు. అదే సమయంలో అక్కడే ఉన్న ఆమె తమ్ముళ్లు మధుర మోని శేఖర్,వినయ్,సుధాకర్‌తో ఘర్షణ పడ్డారు. ఈ విషయంలో శమంత, సుధాకర్‌పై కం దుకూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న సుధాకర్ తాను కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి తన తల్లి వసంతను బైక్‌పై ఎక్కించుకొని లేమూరు గ్రామం మీదుగా కందుకూరు వైపు వస్తుండగా.. మధ్యాహ్నం జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకొని సుధాకర్ ను హత్య చేయాలని నిర్ణయించుకొని లేమూరు గ్రామం దాటగానే శేఖర్, వినయ్ లు, సుధాకర్ వాహనానికి అడ్డు వచ్చి అత డిని కింద పడేసి కర్రలు,రాళ్లతో దాడి చేశారు. అతని ముఖంతో పాటు శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. మృతి చెందాడని అనుకొని వెళ్లిపోయారు. తర్వాత అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కాగా, తల్లి వసంతపై కూడా రాళ్ల దాడి చేయడంతో ఆమెకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు సుధాకర్ తమ్ముడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు చేసుకొని శవ పంచనామా నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చేపలు పట్టేందుకుకెళ్లి
వ్యక్తి మృతి

పరిగి, మార్చి 23: చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పరిగి మండలం ఇబ్రహీంపూర్‌లో చోటు చేసుకుంది. ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రాఘుపురం నర్సింహులు కుల వృత్తిలో భాగంగా శనివారం సాయంత్రం ఇబ్రహీంపూర్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. సాయంత్రం నుంచి గాలించగా ఆదివారం మధ్యాహ్నం నర్సింహులు మృతదేహం బయటపడింది. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని
భర్త ఆత్మహత్య

బంట్వారం(కోట్‌పల్లి), మార్చి 23: భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపానికి గురై, భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగు చూసింది. ఎస్ఐ గఫార్ కథనం ప్రకా రం.. మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన బోయిని అశోక్(33) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఈయనకు పదేండ్ల క్రితం వివాహం జరిగింది. కాగా గత కొన్నాళ్లుగా తాగుడుకు బానిసయ్యాడు. రెండు రోజుల క్రిందట మృతుడి భార్య నవనీత తల్లిగారింటికి వెళ్లింది. దీంతో అశోక్ మనస్తాపానికి గురై తాగిన మైకంలో ఇంట్లో శనివారం రాత్రి దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నవనీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీ అమిత్ కుమార్ S/o గన్ వీర్ సింగ్, శ్రీ చందా రవీందర్, S/o పెంటయ్య తో కలిసి సేల్ డీడ్ కుదుర్చుకుంటున్నారని ఇది సర్వే నెం.231/ఆ /1/1లో ఎ.1-10గుం.లు, సర్వే నెం.231/ఆ/2/1 లో ఎ.0-10గుం.ల విస్తీర్ణంలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడానికి సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది. మొత్తం భూమి ఎ.1-20గుం.ల విస్తీర్ణంలో ఉంది, ఇంది రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, చంద్రదాన గ్రామంలో ఉంది, దీని సరిహద్దులు: **తూర్పు:** కుమ్మరి యాదయ్య భూమి, **పశ్చిమం:** రోడ్డు, **ఉత్తరం:** ముస్లి జంగయ్య భూమి, **దక్షిణం:** జెట్టా సాయి కిరణ్ భూమి. పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి(లు) ఏదైనా అభ్యంతరాలు, హక్కులు లేదా ఆసక్తి కలిగి ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి (7) ఏడు రోజులలోపు చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటరీ ఆధారాలతో వారి అభ్యంతరాన్ని తెలియజేయవచ్చు, లేకుంటే నా క్లయింట్ తనకు అనుకూలంగా సేల్ డీడ్‌ను అమలు చేయడానికి ముందుకు వెళ్తాడు మరియు ఆ తర్వాత వచ్చే ఏవైనా అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోరు.

DANDU NARASIMHA Advocate, Plot No.53, 2nd Floor, Road No.4, Padma Nagar Colony, Karmanghat, Hyderabad - 500079. Cell: 9666969908.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య

- ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

మృతుడు బొడ్డు మహేశ్(ఫైల్)

మీడియా ఎదుట రోదిస్తున్న మృతుడి తల్లి, సోదరి

మన్సూరాబాద్, మార్చి 23: ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధి శివగంగ కాలనీలో పాత నేరస్తుడైన ఓ వ్యక్తి అర్ధరాత్రి దారుణహత్యకు గురయ్యాడు. పాత కక్షల నేపథ్యంలోనే హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులు పోలీసులకు లొంగిపోయినట్టు సమాచారం. పోలీసులు, మృ తుడి కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, భరత్‌నగర్‌కు చెందిన బొడ్డు మహేశ్(31) ప్రస్తుతం ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. మహేశ్‌కు భార్య, కూతురు ఉన్నట్లు సమాచారం. బొడ్డు మహేశ్‌కు పురుషోత్తం, సందీప్, రాము, నాగార్జునతోపాటు మరికొందరితో స్నేహం ఉన్నది. స్నేహితులైనప్పటికీ మహేశ్, పురుషోత్తం వేర్వేరుగా గ్యాంగ్‌లు నడుపుతున్నారు. కొన్నేళ్లుగా ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. రెండేండ్ల క్రితం తట్టిఅన్నారంలోని ఓ బార్‌లో మద్యం సేవించిన మహేశ్, పురుషోత్తం గొడవపడ్డారు. పురుషోత్తం బీరు బాటిల్‌తో మహేశ్ తలపై కొట్టడంతో గాయాలయ్యాయి. ఈ విషయమై హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నాటి నుంచి బొడ్డు మహేశ్, పురుషోత్తం మధ్య కక్షలు పెరిగాయి. తనపై దాడికి పాల్పడిన పురుషోత్తంపై మహేశ్ కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో మూడు నెలల క్రితం చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ క్లినిక్ వద్ద ఉన్న పురుషోత్తంతో పాటు మరో వ్యక్తిపై బొడ్డు మహేశ్ దాడికి పాల్పడ్డాడు. పురుషోత్తం అతడి మిత్రుడు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. దాడికి పాల్పడిన బొడ్డు మహేశ్‌ను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. 20 రోజుల కిందట బొడ్డు మహేశ్ జైలు నుంచి విడుదలయ్యాడు. అయితే మహేశ్ బతికి ఉంటే తనకు ప్రాణహాని ఉంటుందని భావించిన పురుషోత్తం అతడి మిత్రులు.. ఎలాగైనా మహేశ్‌ను అంతమొందించాలని పథకం వేసుకున్నారు. అందులోభాగంగా మూడు రోజుల నుంచి మహేశ్‌ను వెంబడిస్తూ అదను కోసం చూస్తున్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో బొడ్డు మహేశ్ తన స్నేహితుడితో కలిసి హోండా యాక్టివాపై ఆర్టీసీ కాలనీ నుంచి శివగంగ కాలనీ వైపునకు వెళ్తున్నాడు. అప్పటికే ఆ ప్రాంతంలో మాటువేసి ఉన్న పురుషోత్తం గ్యాంగ్ మహేశ్ శివగంగ కాలనీ వద్దకు రాగానే వెనుక నుంచి కారుతో బైక్‌ను ఢీకొట్టారు. బైక్ పైనుంచి మహేశ్ కింద పడిపోగానే కారులో ఉన్న పురుషోత్తం, నాగార్జున, రాము, సందీప్ ఒక్క ఉదుటున కిందికి దిగారు. పరుగెత్తుతున్న మహేశ్‌ను వెంబడించి గొడ్డలి, కత్తులు, కొడవళ్లతో విచక్షణారహితంగా దాడి చేసి పరారయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న మహేశ్‌ను ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మహేశ్‌ను హతమార్చిన అనంతరం నిందితులు పురుషోత్తం, సందీప్, నాగార్జున, రాము పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. హత్యలో మరికొందరు పాల్గొన్నట్టు పోలీసులు భావిస్తున్నారు. నిందితులు నలుగురిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. బొడ్డు మహేశ్‌ను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుడి సోద రి మౌనిక ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మృతుడి సోదరి మౌనిక, అతడి తల్లి విలేకరులతో మాట్లాడుతూ మహేశ్ హత్య వెనుక పురుషోత్తం బావతో పాటు ఆర్కేపురం డివిజన్ అల్కాపురి ప్రాంతానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ నాయకుల హస్తం ఉందని వారు ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

డీజిల్ ట్యాంకర్‌లో మంటలు...

మూసాపేట, మార్చి 23: నిర్మానుష్య ప్రదేశంలో పార్క్ చేసిన వాహనం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన ప్రకారం.. ఐడీఎల్ చెరువు సమీపంలో ప్రైవేట్ బస్సు పార్కింగ్ ఉన్నది. అందులో బస్సులతో పాటు ట్యాంకర్ పార్క్ చేసి ఉన్నది. ట్యాంకర్‌లో మిగిలిపోయిన డీజిల్ తీసే క్రమంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డీజిల్ ట్యాంకర్‌తోపాటు పక్కనున్న కారుకు సైతం మంటలు అంటుకున్నాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి, కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది రెండు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత ఎంసెట్ కోచింగ్ ప్రారంభం

తాండూరు, మార్చి 23: బాలికలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో హిందూ ధార్మిక పరిషత్, సేవా భారతి ఆధ్వర్యంలో ఆదివారం తాండూరు భాష్యం కళాశాలలో ఎంసెట్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఆర్‌బీవోఎల్ ఎండీ సరళారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్, సేవా భారతి ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థినులు ఉన్నారు.

నకిలీ సిగరెట్ల పట్టివేత..నిందితుడి అరెస్ట్

కార్వాన్, మార్చి 23: నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్న ఓ నిందితుడిని టప్పాచబుత్రా పోలీసులు అరెస్టు చేసి నిందితుడి నుంచి నకిలీ సరుకుతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. జిర్రా ప్రాంతానికి చెందిన సయ్యద్ అబ్దుల్ ఖాద్రి(28) బెంగళూరు నుంచి ఐటీసీ కంపెనీకి చెందిన దాదాపు రూ.16,80,000 విలువైన గోల్డ్ ఫ్లాగ్ నకిలీ సిగరెట్లను తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. విశ్వసనీయ సమాచారం మేరకు టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములు నేతృత్వంలో పోలీసులు దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ నకిలీ సరుకును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962